

సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,7 మే 2025

8 పేజీలు


## రైతు పండించిన

# ప్రతిధాన్యం గింజ కొంటాం

- తేమ శాతం గురించి రైతులు ఆందోళన చెందవద్దు
- తేమ శాతం ఎంత ఉన్నా ధాన్యం కొనుగోలు చేసి తీరుతాం
- ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు సృష్టించొద్దు
- ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు సహకరించాలి
- ధాన్యం సేకరణలో రాష్ట్రంలోనే నిడదవోలు ముందంజ
- మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** వర్షం వచ్చి ధాన్యంలో తేమ శాతం పెరిగిందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరి నుండి ధాన్యం సేకరించి తీరుతామన్నారు. మంగళవారం నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన అంశాలపై మంత్రి కందుల దుర్గేష్ స్పష్టతనిచ్చారు. సాధారణంగా తేమశాతం 17కు మించితే ధాన్యం కొనుగోలు చేయరు కానీ కూటమి ప్రభుత్వం తేమ శాతాన్ని పట్టించుకోకుండా ఆరుగాలం శ్రమించిన రైతన్న నుండి ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాలో నిర్దేశిత సమయంలో నగదు జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తేమ శాతం పెరిగితే ధాన్యం కొనుగోలు చేయమన్న అపోహలు రైతులు నమ్మవద్దన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసి తీరుతామని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు. రైస్ మిల్లర్లు రైతుల నుండి ఏ రకమైన ధాన్యాన్ని అయినా సేకరించి తీరాలని ఆదేశించారు. ఈ విషయమై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.గతంలో రెండు మూడు నెలలైనా అన్నదాతల నుండి సేకరించినధాన్యానికి నగదుజమ చేయలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడాలన్న ఉద్దేశంతో నూటికి నూరు ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. త్వరితగతిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్న విషయాన్ని గుర్తుచేశారు. సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తినప్పుడు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అది ఎంతమాత్రం సరైన విధానం కాదని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు విషయంతో తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. తమది రైతు పక్షపాది ప్రభుత్వమని త్వరలోనే రైతుల ఖాతాల్లో రూ.20,000 నగదు జమ చేసే పథకాన్ని ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు రైతులకు సహకరించాలన్నారు.ధాన్యం సేకరణ విషయంలో నిడదవోలు నియోజకవర్గం ముందంజలో ఉందని తెలిపారు. రైతుకు ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత తనదని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతుల నుండి ధాన్యాన్ని సేకరించిన కేవలం రెండు రోజుల్లోనే ఒక్కోసందర్భంలో కేవలం రోజు ల్లోనే నగదు జమ చేస్తుందన్నారు.ఇది తమ ప్రభుత్వ ఘన విజయమన్నా రు. పంట విస్తీర్ణం పెరగడం, దిగుబడి ఎక్కువవడం, రైతు ప్రభుత్వం ఇస్తున్న డబ్బుతో సంతృప్తి వ్యక్తం చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువ ధాన్యాన్ని సేకరించే పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచామన్నారు. తూర్పుగోదావరి జిల్లా మొత్తంగా పరిశీలిస్తే కేవలం నిడదవోలు మండలంలోనే 43,229 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. ఇది రాష్ట్రంలోనే అత్యధికం అన్నారు. ఉండ్రాజవరం మండలంలో

- తరువాయి 2లో..



## పన్నుల వసూళ్లలో రూ.20 కోట్ల మేర అదనపు ఆదాయం

# అభినందనీయం

-షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ పన్ను బకాయిలుపై జిఎస్‌టి అధికారుల ద్వారా తనిఖీలు నిర్వహించాలి
-మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్‌తో కలిసి ఇంజనీరింగ్, అకౌంటింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, గార్డెనింగ్‌పై సమీక్ష
-కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పనులలో, వాటి చెల్లింపులు జాప్యాన్ని నివారించాలని,నాణ్యత ప్రమాణాలుపై ఆడిటింగ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కమీషనర్ కేతన్ గార్గ్ తో కలసి స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ఆర్ఎమ్‌సి పరిధిలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులు, చెల్లింపులు, టౌన్ ప్లానింగ్ విభాగంపై సమీక్షనిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, పనులు పూర్తయ్యేవ్యవధి, పనులు పూర్తయిన తర్వాత చెల్లింపుల వ్యవధిని హేతుబద్ధీకరించాలన్నారు. చేపట్టిన పనులు, వాటి వివరాలు నిర్ధారణఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహిస్తారని,చెల్లింపులు విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. సాంకేతిక అనుమతుల కోసం నాలుగు నెలల సమయం తీసుకోవడం సరికాదని, కౌన్సిల్ తీర్మానాన్ని (సిఆర్)బూచిగా చూపించి పనులు

- తరువాయి 2లో..

## పట్టాలమ్మ అమ్మవారికి

# బోనాల సమర్పించిన ఎమ్మెల్యే శిరీషదేవి

-అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని వట్టిగడ్డ గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పట్టాలమ్మ అమ్మవారికి నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి బోనాలను సమర్పించారు. మంగళవారం గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే శిరీషదేవి అమ్మవారి ప్రతి రూపాలైన బోనాలను గ్రామపుర వీదుల్లో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి అమ్మవారి గుడిలో సమర్పించి ఎమ్మెల్యే దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అలానేగ్రామస్తులుమొక్కులు తీర్చుకున్నారు. వట్టిగడ్డ గ్రామ ఇలవేలుపు పట్టాలమ్మ అమ్మవారి జాతర మూడు రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఆలయం కమిటీ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే దంపతులను తంటికొండ గ్రామ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి పూలమాలలు వేసి దుస్సాలువాతోఘనంగా సత్కరించారు. నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మటం విజయభాస్కర్,లోతా లక్ష్మణరావు,టిడిపి సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్ర రాజు, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, గణజల తాతారావు, రెడ్డి రమణ, జట్టి మధు, మాకి రెడ్డి లోవ, పల్లి నానాజీ, కృష్ణ తదితరులు ఉన్నారు. స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ నరసింహ మూర్తి నేతృత్వంలో పోలీసులు విధులు నిర్వహించారు.




# బాలలను ఉన్నత చదువులు చదివించాలి






- వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజఅభివృద్ధి జరుగుతుంది
- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్

పెదపాడు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో మంగళవారం అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు మాట్లాడుతూ శ్రామికుల పిల్లలు శ్రామికులుగా ఉండరాదని, బాలలకు ఉన్నత చదువులు చదివించడం వల్ల వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజ అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు. బాలలు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చిన్ననాటి నుండే ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాలలో అక్కడక్కడ వెట్టి చాకిరి వంటి అసాంఘిక కార్యక్రమాలు ఇంకా కొనసాగుతున్నాయని ఇటువంటి వాటిని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని సూచించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ రూరల్ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనకబడిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని సూచించారు. ప్రతి కార్మికులు తమ వివరాలను ఈ-శ్రాం పోర్టల్ నందు నమోదు చేసుకోవడం ద్వారా ఉచిత పథకాలు ఇన్సూరెన్స్, వైద్యం, ప్రధానమంత్రి ఆవాసన యోజన,మొదలైన పథకాలను పొందటంలో సులభతరం అవుతుందని తెలిపారు. పల్లెలలో బాల్యవివాహాలు తరచుగా జరుగుతున్నాయని కావున అధికారులు ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రభుత్వ ,స్వచ్ఛంద సంస్థలకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పి.రత్నరాజు, డిసిపివో సూర్య చక్రవేణి, అసిస్టెంటు ప్రాజెక్టు మేనేజరు పి.శ్రీదేవి, అసిస్టెంటు ప్రాజెక్టు అధికారి షేక్ బాషారహ్ తుల్లా, గ్రామ సర్పంచి కె.పద్మా వతి, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.బాలలకు ఉన్నత చదువులు చదివించడం వల్ల వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజఅభివృద్ధి జరుగుతుందని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అన్నారు.

# కిషోరి వికాసంపై అవగాహన కార్యక్రమం



పాలకోడేరు,మేజర్‌న్యూస్ : పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామంలో మంగళవారం కిషోరీ వికాసం ప్రోగ్రాం గురించి అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు అధ్యక్షతన జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఆకివీడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిపిడిఓ వాణి విజయరత్నం మాట్లాడుతూ కిషోరి వికాసం కార్యక్రమం మే 2 వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకూ ప్రతి మంగళవారం, శుక్రవారం ఆకివీడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాలలో జరుగుతుందని ముఖ్యంగా ఈకార్యక్రమం ఉద్దేశం కిశోర బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిసరాల శుభ్రత,పౌష్టికాహారం,నైపుణ్యాలకు సంబంధించిన అంశాలను తెలియపరచడం జరుగుతుందన్నారు. అధ్యక్షత వహించిన సర్పంచ్ వంశీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో అంగన్వాడి ఆధ్వర్యంలో బాలికలకు, బాలింతలకు, పిల్లలకు అందజేసే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాజేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి,ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు,డ్వాక్రా వివోఏలు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి విద్యార్థుల విజయ కేతనం



రాజమండ్రి,మేజర్‌న్యూస్ : :ఈస్ట్ గోదావరి జిల్లా పాత తుంగపాడు గ్రామంలో శ్రీ సత్య సాయి విద్య నికేతన్ స్కూల్లో జరిగిన ఇంటర్ స్టేట్ కరటే &కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ కప్ -2025 టోర్నమెంట్‌లో రాజమండ్రి విద్యార్థుల విజయ కేతనం ఎగరావేశారు.శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ( సీతంపేట) స్టూడెంట్స్ బాలమణికంఠ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు లాసలెట్ విద్యానిలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ (తొర్రేడు) మరియు శ్రీ సునంద ఇంగ్లీష్ మీడియం స్కూల్( జాంపేట) మరియు శ్రీ చైతన్య టెక్నో స్కూల్( బొమ్మూరు) స్టూడెంట్స్ కాటస్ మరియు కుమిటే విభాగంలో పలు కేటగిరీలో గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ సాధించిన మా విద్యార్థులు మోక్షిత్ ,కే. లావణ్య రమ్య, దీక్షిత, పి.సహస్ర రేఖ,పి నవ్య సూర్య తేజస్వి, ఎస్.శ్రీసహస్ర,వి.యశ్విని, బి.ఉషానందిని, బి.అంజలి, బి.అక్షర, ఎ. ప్రసన్న పి. పూజ, జి.యశస్వి,జి. ధనస్వి,సిఎచ్. కోవింద్, జి జస్వంత్, జె. శశి వర్ధన్, డి. భువనేశ్, పి. అకిరా నందన్, టి. సంతోష్, వి.కుశల్ శివ, ఎ.ప్రవీణ్, టి. శ్రీ గణేష్, ఎ. వికాస్ నారాయణ, ఎ. హర్ష వర్ధన్ సాయి,ఎస్. శరత్ శ్రీ వంశీ, జె.శేషంత్,ప్రతిభను కనపరిచారు బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్ గర్ల్స్ విభాగంలో :-

ప్రథమ బహుమతి ఎన్. శ్రీ లక్ష్మిలత (ఇంటర్‌లో 989 మార్క్స్)గోల్డ్ మెడల్‌తో పాటు ట్రోఫీ ద్వితీయ బహుమతికే. లక్ష్మి భవాని సిల్వర్ మెడల్‌తో పాటు ట్రోఫీబ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్ బాయ్స్ విభాగంలో పి. వెంకట చరణ్ ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్‌తో పాటు ట్రోఫీని కైవసం చేసుకున్నాడు అలాగే ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని టీం కైవసం చేసుకున్నారు అలాగే కరాటే విద్యా నేర్చుకుంటు చదువు లో కూడా రాణించిన

జె. నాగ చంద్ర సంజన ప్రణక్య (ZPHS 560 మార్క్స్ ) ను ఈస్ట్ జోన్ డీస్పీ. బి. విద్య గారు సత్కరించారు అలాగే విద్య గారు మాట్లాడుతూ ఆట లతో పాటు విద్య మరియు ఆడపిల్ల పై జరుగుతున్నా విషయాల గురించి మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లకి ఈ విద్య చాలా అవసరం. ప్రతి తల్లి తండ్రులు వీటిపై అవగాహనా తెలుసుకొని వాళ్ళను ప్రోత్సహించిన తల్లితండ్రులును స్టూడెంట్స్‌ని మరియు వీరికి శిక్షణ ఇస్తున్న మాస్టర్ పిల్లి. అరుణ్ కుమార్ మరియు కోచ్ పైడిమాళ్ళ సుధీర్ కుమార్ మరియు ఇన్స్టర్.పి.విజయ్, ఎ.వెంకట కావ్య శ్రీ మాస్టర్స్ అందరికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీ చైతన్య రీజినల్ ఇంచార్జ్ శ్రీ ఉదయ్ కుమార్ గారు మరియు శ్రీ చైతన్య ప్రిన్సిపల పి.మహేశ్వరరావు లాస్లిట్ విద్యాలయం కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ జీన్స్ ఫ్రాన్సిస్, ఆన్సన్, బొమ్మూరు చైతన్య ప్రిన్సిపాల్ జీవి శర్మ మరియు మెగా జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ శ్రీ పి ప్రమోద్ కుమార్‌తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రైతు పండించిన ప్రతిధాన్యం గింజ కొంటాం

మొదటిపేజీ తరువాయి

23,223 మెట్రిక్ టన్నులు, పెరవలి 21,234 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. రైతులందరూ సంతృప్తి చెందేలా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు.వ్యవసాయ, పౌర సరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలతో ఎప్పటికప్పుడు ఈ అంశాలపై వివరాలు సేకరిస్తున్నామన్నారు. తాను వియత్నాం పర్యటనలో ఉన్నప్పటికీ సబ్ కలెక్టర్, జేసీ, ఏడీ, ఎమ్మార్వోలతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకున్నా అని తెలిపారు. ఈ క్రమంలో పలుచోట్ల ధాన్యం సేకరణ టార్గెట్ లు పెంచి మరీ సేకరించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎ.ఎస్.ఓ యం. నాగాంజనేయులు, వ్యవసాయ శాఖ ఏడి పి.చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏవో సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో రూ.20 కోట్ల మేర అదనపు ఆదాయం అభినందనీయం

మొదటిపేజీ తరువాయి

ఆలస్యం చెయ్యవద్దని సూచించారు. ప్రజారోగ్యానికి సంబంధించిన పనులను వెంటనే చేపట్టాలని, ఒకవారంలో వర్క్ ఆర్డర్ ఇవ్వాలని చెప్పారు. అయితే సిఆర్ లేకుంటే వర్క్ ఆర్డర్ ఇవ్వకుండా ఆపవచ్చని చెప్పారు. పనుల ఆలస్యానికి కారణమయిన గుత్తేదారు పై జరిమానా విధించాలని చెప్పారు. చేపట్టిన, అపరిష్కృత (పెండింగ్) ఉన్న, పూర్తయిన పనుల వివరాలునెలల వారీగా నమోదు చేయాలన్నారు. సగటున ఎంత చెల్లించారు, ఎంత సమయంలో చెల్లించారో తెలపాలన్నారు.పనులు పూర్తి అయిన తరువాత బిల్‌రికార్డు చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నారని, ఈ ప్రక్రియను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం లో భవన అనుమతులు, వాటిలో ఆక్యుపెన్సీ ధృవీకరణ పొందిన వాటి వివరాలు బేరీజు వేసుకోవాలన్నారు. నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టి ఉన్న వారు ఆక్యుపెన్సీ ధృవీకరణ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. అటువంటి వాటి పై దృష్టి సారించడం ముఖ్యం అన్నారు. అదే సమయంలో గత ఆర్థిక సంవత్సరంలో పన్నుల వసూళ్ల లో, ఈ ఏడాది ముందస్తు పన్ను చెల్లింపు కోసం 5 శాతం రిబేట్ వసూళ్ల లో రూ.33 కోట్ల మేర చెయ్యడం జరిగిందని, ఇందు కోసం పనిచేసిన వారిని ప్రత్యేకంగా కలెక్టర్ పి. ప్రశాంతి అభినందించారు.

1-4-2024 నుండి 31-3-2025 వరకూ ఇంటి పన్నులు రూ.62.61 కోట్లు, ఖాళీ స్థలం పన్నులు రూ.11.43 కోట్లు, నీటి చార్జీల రూ.9.19 కోట్లు వెరసి రూ.83.23 కోట్లు వసూలు చేశారనీ మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ తెలియ చేశారు. గత ఏడాది కంటే రూ.20 కోట్ల మేర అధిక మొత్తంలో వసూళ్ళు సాధించడం అధికారులు, సిబ్బంది సమన్వయంతో సాధ్యం అయిందన్న విషయాన్ని తెలిపారు. పార్కుల నిర్వహణ, శానిటేషన్ ప్రక్రియ, వాహనాలు వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ - పివి రామలుంగేశ్వర్ డిప్యూటీ .కమీషనర్- ఎస్.వెంకట రమణ, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.కోటేశ్వరరావు , సిటీ ప్లానర్ జి.కోటయ్య మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.ఎ.వినుత్న కార్యదర్శి జి.శైలజావల్లి, మేనేజర్ మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి గవరవరంలో సత్యదేవుని కల్యాణోత్సవాలు



కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామంలో వేంచేసిన శ్రీ రమా సత్య నారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 7వ తేదీ బుధవారం ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 1932లో ప్రతిష్ఠ, దేవాలయ నిర్మాణం జరిగిన ఈ ఆలయంలో గత 92 సం.రాలుగా సత్యదేవుని కల్యాణోత్సవం నిర్వహిస్తు న్నారు. మొదటిరోజు బుధవారం అయ్యావారు, అమ్మవార్లను పెళ్లి కుమారుడు, పెళ్లికుమార్తెగా చేయుట, 8వ తేదీ గురువారం రాత్రి 8 గం.లకు కల్యాణం, 9వ తేదీ శుక్రవారం ఉదయం 9గం.లకు సామూహిక సత్యవ్రతముల అనంతరం అన్నప్రసాద వితర జరపనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని, స్వామివారి కల్యాణం తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

# అదనంగా లక్ష టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం

– రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోంది
– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



అమలాపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారాగతంలో ఇచ్చిన రెండు లక్షల మెట్రిక్ టన్నుల టార్గెట్‌కు అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రబి సీజన్లో ఆశించిన ఉత్పత్తులలో 34 శాతం మేర అనగా రెండు లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే టార్గెట్‌ను ప్రభుత్వం నిర్దేశించారని, ఈనెల ఐదో తేదీన కాకినాడలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ తీరు సమీక్షలో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌కి జిల్లా యంత్రాంగం మరియు మిల్లర్లు టార్గెట్ పెంచాలన్న అభ్యర్థన మేరకు అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆమో దించారని తెలిపారు ఈ టార్గెట్‌లో 40 వేల మెట్రిక్ టన్నులు బాయిల్ రైసు, 60 వేల మెట్రిక్ టన్నులు రా రైస్ సేకరించాలని లక్ష్యంగా నిర్దే శించారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఒక లక్ష, 2 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 24 గంటల లోపు ధాన్యం సొమ్ములు రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలను కూడా 1:2 గా తగ్గించిందన్నారు. ఉదాహరణకు ఒక కోటి రూపాయ లు బ్యాంకు గ్యారంటీ ఇస్తే రెండు కోట్ల మేర ప్రభుత్వ పరంగా మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు ఇటీవల కురిసిన అకాల వర్షాలు దృష్టిలో పెట్టుకుని రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం దృష్టి సారించిందని, రైతులు కూడా వాతావరణ హెచ్చరికలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అకాల వర్షాలకు తడిసిపోయి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా ఇబ్బందులు, సమస్యలు సందేహాలు ఉన్నట్లయితే జిల్లాస్థాయిలో ఉన్న కమాండ కంట్రోల్ రూమ్ నెంబర్లు 83094 32487, 94416 92275 సంప్రదించి నివృత్తి చేసుకొని పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 17 గా ఉంటే కనీస గిట్టుబాటు ధరను చెల్లిస్తారని, 18 శాతం ఉంటే ఒక కేజీ, 19 శాతం ఉంటే 2 కేజీలు, 20% ఉంటే 3 కేజీలు, 21% ఉంటే 4 కేజీలు, 22 శాతం ఉంటే 5 కేజీలు, 22% కన్నా తేమ శాతం ఎక్కువ ఉన్న ఐదు కేజీలు మాత్రమే తరుగులను విధించాలని మిల్లర్లను ఆదేశించామన్నారు. బొండాలు రకానికి బహిరంగ మార్కెట్లో డిమాండ్ ఉందన్నారు. రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ధాన్యం పండించిన రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతోందన్నారు. గతంలో దీపం-1 పథకం కింద ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేదని ప్రస్తుతం దీపం-2 క్రింద నాలుగు మాసాలకు ఒక సిలిండర్ను ఉచితంగా అందిస్తోందని ఈ విధంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా తెల్ల రేషన్ కార్డు కలిగినవారికి అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తమ పర్య టనలలో ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. దీపం-2 కింద ప్రస్తుతం రెండవ దశ కొనసాగుతుందని, రెండో సిలిండర్ పొందేందుకు ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి సేవలు, పిజిఆర్ఎస్ అర్జీలు పరిష్కార నాణ్యత, ఉచిత సిలిండర్ల పంపిణీ వంటి సంక్షేమ పథకాల సంతృప్తి స్థాయిలను ఐవిఆర్ఎస్ పోర్టల్ ద్వారా లబ్ధిదారుల నుండి ప్రభుత్వం కోరుతోందని ఆ దిశగా సంతృప్తి స్థాయిలను మెరుగుపరుస్తూ జిల్లాను సంక్షేమ పథ కాల అమ లులో ముందంజలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ.ఉదయ భాస్కర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.బాల సరస్వతి, అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న రామచంద్రపురంలో జాబ్ మేళా

– పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు



రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : రాష్ట్రకార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామ చంద్రపురంలోని ఉపాధిభవన్లో ఈనెల 11న (ఆదివారం) ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈజాబ్ మేళాకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా చదివిన 18 నుండి 26 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారు శ్రీసిటీ, తడ, తిరుపతిలో పనిచేసే విధముగా Rs.14,800 నుండి Rs.17,600 వరకు జీతం, షిఫ్ట్ సమయంలో భోజన, రవాణా సదుపాయంతో బ్లూ స్టార్, కోల్గేట్, డైకిన్, పానాసోనిక్, NS ఇన్స్ట్రుమెంట్స్, ఏషియన్ ఆటో పార్ట్స్ వంటి సుమారు 6 కంపెనీలలో ప్రొడక్షన్ ఆపరేటర్లుగా పని చేయాల్సి ఉంటుంది. అలాగే టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుండి 35 సంవత్సరాల లోపు పురుష అభ్యర్థులకు రూ.15,000 నుండి రూ.20,000 జీతం, ఉచిత వసతి మరియు షిఫ్ట్ సమయంలో భోజన, రవాణా సదుపాయంతో అనంతపురం జిల్లా పెనుగొండలో పని చేసే విధముగా కియా మోటార్స్‌లో ప్రొడక్షన్ మరియు క్వాలిటీ డిపార్ట్మెంట్‌లో ఆపరేటర్‌లుగా పనిచేయుటకు కావలెను. అలాగే ఐటిఐ ఫిట్టర్, డిప్లమా ఇన్ మెకానికల్, కెమికల్, ఎలక్ట్రానిక్స్, ఇంటర్, బిఏ, బీకాం చదివిన 18 నుండి 25 పురుష అభ్యర్థులకు, బీఎస్సీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ చదివిన 18 నుండి 25 సంవత్సరాల లోపు అభ్యర్థులకు హైదరాబాద్‌లో పని చేయు విధముగా రూ.1.6 లక్షల నుండి 2.8 లక్షల వార్షిక వేతనంతో హెటిరో లాబ్స్ నందు జూనియర్ ఆపరేటర్/కెమిస్ట్/ఇంజనీర్/ట్రైనీ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 95154 81671లో సంప్రదించాలని కోరడమైనది.

# మరిడమ్మ అమ్మవార్కి పంచామృతాభిషేకం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి మండపంలో జన్మ నక్షత్రం మఖ నక్షత్రం సందర్భంగా పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమ, చందనం, విభూదిలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి, అనంతరం స్వర్ణ, రజతాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

అనంతరం శ్రీ అమ్మవారి పారాయణం చేసిన మహిళా భక్తులకు, ఇతర భక్తులకు దేవస్థాన ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌హెచ్‌పిలు, అసోసియేషన్ క్షమాపణ చెప్పాలి





– పిహెచ్‌సి నెల్లిపాక సిబ్బంది నిరసన ప్రదర్శన

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పిహెచ్‌సి నెల్లిపాక, గత వారం రోజులుగా వారి డిమాండ్లు సాధించుకోవడానికి నిరసన చేస్తున్న ఎన్‌హెచ ఎం సిబ్బంది ఐన ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఒలు వారి కష్ట నష్టా లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి డిమాండ్లు సాధించుకో వలసింది పోయి మొత్తం వైద్య ఆరోగ్యశాఖ విధానాన్ని, వైద్యులను, పారామెడికల్ సిబ్బందిని, ముఖ్యంగా సూపర్వైజర్ లను, ఎఎన్ఎం లను అవమానిస్తూ, కించపరుస్తూ మాట్లాడడం, సోషల్ మీడియాలో పోస్టు పెట్టడాన్ని తీవ్రంగా కండిస్తూ.. వెంటనే సంబంధిత వ్యక్తులు,అసోసియేషన్ బాధ్యులు క్షమాప ణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నెల్లిపాక పిహెచ్‌సి సిబ్బంది నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు, ఎపి మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుజ్జా సీతమ్మ మాట్లాడుతూ గుర్తింపు గౌరవం అనేవి ఉన్నత చదువులు చదివినంత మాత్రాన ఇచ్చేవి కాదని, అంకితభావంతో ఇన్నాళ్లు మేము సమాజానికి చేసిన సర్వీస్, సత్ప్రవర్తనతో ఈ స్థాయికి చేరుకున్నామని, ఈ చిన్న లాజిక్ తెలుసుకోడానికి ఉన్నత చదువులు అవసరం లేదని, కొద్దిపాటి కామన్ సెన్స్ ఉంటే సరిపోద్దని, కానీ ఉన్నత చదు వులు చదివామనే అహంకారంతో మిడిసిపడుతూ నోటికొచ్చి నట్టు వాగితే సహించేది లేదని హెచ్చరిస్తూ తక్షణమే అసోసి యేషన్ బాధ్యులు, సంబంధిత వ్యక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం చింతూరు డిప్యూటీ డిఎం & హెచ్‌ఓ డా.పుల్లయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో వైద్యాధికారులు డా.గౌతమి, డా.నాగమణి, పిహెచ్ ఎన్.అరుంధతి, ఫార్మసిస్ట్, ఎల్‌టిలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఒరిజినల్ సర్టిఫికెట్స్ పడిపోయినవి

డాక్టర్ ఎం.యు.వి.దర్శిని ముద్దాడ వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కూడిన ఫైల్ (అందులో పదవ తరగతి మార్కుల లిస్ట్, టి.సి, ఇంటర్ మార్కుల లిస్ట్, టిసి, ఎం.బి.బి.ఎస్. ఏపి మెడికల్ కౌన్సిల్ సర్టిఫికెట్, ఎన్‌టిఆర్ యుహెచ్‌సి డిగ్రీ సర్టిఫికెట్, నాలుగు సంవత్సరాల ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్‌లతో కూడిన ఫైల్) ఈ నెల 3వ తేదిన కాకినాడ నగరంలో భానుగుడి జంక్షన్ నుండి అపోలో ఆసుపత్రికి వెళుతుండగా, దారిలో పడిపోయినవి. కావున దయుంచి ఎవరికైన ఈ ఫైల్ సర్టిఫికెట్స్ దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించి తెలియపరచ వలసినదిగా కోరుచున్నాము.

డా. ఎం.ఉషా ప్రియదర్శిని
5వ ఫ్లోర్, ఎస్.ఆర్.ఆర్. హైట్స్, రెవెన్యూ కాలనీ, కాకినాడ.
సెల్ : 9494294526

# ఏడాది గడుస్తున్న స్కీములు లేవు అన్నీ స్కాములే

- అక్రమ ఒప్పందాలతో ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న స్కీముల సంగతి మరిచి స్కామ్‌ల బాట పట్టిందని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. స్కీములు ముసుగులో స్కాములు చేస్తూ నాయకులు తమ జేబులు నింపుకుంటున్నారని జగన్ పాలనలో ప్రతి ఒప్పందంలోను పారదర్శకత కనిపిస్తే నేడు చంద్రబాబు ప్రభుత్వంలో పారదర్శకత లోపించి దోపిడీ మోసం కనిపిస్తున్నాయని అన్నారు. ఇసుక మాఫియా, మట్టి మాఫియా,లిక్కర్ మాఫియా, రాజధాని నిర్మాణాల్లో అంచనాలు ఊహించనంత విధంగా పెంచి ప్రజాధనాన్ని దోచుకోవడం చూస్తున్నామని అన్నారు. తాజాగా లంచాలు తీసుకుంటూ అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకొని ప్రజలకు చంద్రబాబు షాక్ ఇచ్చారని అన్నారు. యాక్సిస్ సంస్థ నుంచి ఏడాదికి 210 కోట్ల యూనిట్లు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని ఇది గత ప్రభుత్వంలో జగన్ చేసుకున్న సెకీ సంస్థతో చేసుకున్న ఒప్పందంతో పోలిస్తే ఒక్కో యూనిట్ మీద 2.10 అదనంగా ఖర్చు చేస్తున్నట్లు లెక్క అని పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే జగన్ నిజాయితీ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని మనస్తత్వం కనిపిస్తే తాజా ఒప్పందంలో ప్రజా ఖజానాను దోచేస్తున్న చంద్రబాబు నైజం అర్థమవుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ విద్యుత్ అవసరాలకు 30 ఏళ్ల పాటు డోకా లేకుండా రైతులకు పగటి పూటే 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించేలా కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో 7వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని యూనిట్ 2.49కే అందించేలా ఒప్పందాన్ని కుదుర్చుకొని లక్ష కోట్లకు పైగా ప్రజాధనాన్ని జగన్ ఆదా చేశారు అని అన్నారు. దీనిని కుంభకోణంగా వర్ణించిన కూటమి ప్రభుత్వం నేడు యూనిట్ విద్యుత్‌ను ఏకంగా 4.60 చొప్పున కొనుగోలు చేసి ప్రజలపై భారాన్ని మోపిందని అన్నారు. లంచాల కోసం అవినీతి కోసం బరితెగించి భారీ ధరకు కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం ద్వారా చరిత్రలోనే అతిపెద్ద స్కాంకు చంద్రబాబు ప్రభుత్వం పాల్పడుతుందని ఆమె విమర్శించారు. యాక్సిస్ ఎనర్జీ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో చంద్రబాబు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం యూనిట్ 4.60 చొప్పున ఉంటే జగన్ ప్రభుత్వం సెకి ఒప్పందంతో పోలిస్తే 2.10 అదనంగా ఖర్చు చేసినట్లు అవుతుందని ఈ భారం అంతా ప్రజలపైనే పడనుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. యూనిట్ విద్యుత్తు రూ.1.9కే వస్తుంటే జగన్ ప్రభుత్వం రూ.2.10 తో ఎందుకు ఒప్పందం చేసుకుంటుందని ప్రచారం చేసిన నాటి ప్రభుత్వ పెద్దలు, ఎల్లో మీడియా రూ.4.6కి యూనిట్ కరెంటు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఏమని ప్రశ్నిస్తారని ఆమె సవాల్ విసిరారు. తాను అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచం ఇంకా తగ్గిస్తాం, గత జగన్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నాశనం చేసింది ఐదేళ్లలో 1.29 లక్షల కోట్లకు పైగా నష్టం జరిగింది అంటూ ఎన్నికల ముందు ఆ తర్వాత శ్వేత పత్రంలో విమర్శలు చేసిన సీఎం చంద్రబాబు ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా మహిళలు ఇప్పటికే గ్రహించారని పేర్కొన్నారు.

# మహాత్మా గాంధీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో మంగళవారం పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల కస్పాండెంట్ సెక్రెటరీ పి.ఎస్. రాజు ప్రారంభించారు. ఈ శిబిరంలో రాజమహేంద్రవరం సాయిరాం డెంటల్ ఆసుపత్రి మాక్సి విజన్ నేత్ర పల్స్ కార్డియాక్ వారి ఈసీజీ ఈకో ఇలియాస్ ఆసుపత్రి వైద్యులు 200 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.వి.ఆర్.పెన్షనర్ల సంఘ నాయకులు వీరభద్రరావు, బమిడిపల్లి సత్యనారాయణ, వైద్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విజేతలకు స్కాలర్షిప్ పరీక్షలు - డా.రామకృష్ణ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పదవ తరగతిలో వెయ్యి మార్కులకుగాను 550 పైన మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే దిశగా సత్య చారిటబుల్ ట్రస్ట్ మరియు సత్యా స్కాన్స్ అండ్ డయాగ్నస్టిక్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల, ఎయిడెడ్ పాఠశాలలో మరియు గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థుల కోసం స్కాలర్షిప్ పరీక్షలను మే 12న కాకినాడలో నిర్వహించేందుకు సత్యచారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్‌డాక్టర్ కాదావెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. కాకినాడ మున్సిపల్ నగరపాలక సంస్థ వెనుక ఉన్న (కల్పనా టాకీస్ సెంటర్) దంటు కళాక్షేత్రంలో అర్హత పరీక్షలను నిర్వహిస్తారని అన్నారు.

ఆ వివరాలను ఆయన పత్రికలకు విడుదల చేశారు. ప్రతి విద్యార్థి పదవ తరగతిలో వెయ్యి మార్కులు గాను 550 సాధించినవారు ఈ స్కాలర్షిప్ పరీక్షలకు అర్హులని వివరించారు. అప్లికేషన్లు వాట్సాప్ ద్వారా పంపించాల్సి ఉంటుందని ప్రస్తావించారు.

కాకినాడ జిల్లా 72073 10223, రాజమండ్రి జిల్లా 90009 01910, అమలాపురం జిల్లా 96525 12779 వాట్సాప్ నెంబర్లకు విద్యార్థి పేరు, హాల్ టికెట్ మరియు మార్కుల జాబితా సాఫ్ట్ కాపీ, పాఠశాల పేరు మరియు గ్రామం, మొబైల్ నెంబరు, పూర్తి చిరునామా పంపాల్సిందిగా సత్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కాదా వెంకటరమణ కోరారు. స్కాలర్షిప్ పరీక్షలలో ఉత్తీర్ణులైన మొదటి ర్యాంకు వారికి రూ.20,000, రెండు మరియు మూడు ర్యాంకులు వారికి రూ.15,000, 4 ర్యాంక్ నుండి నుండి 10 ర్యాంకులు వారికి రూ.10,000, 11ర్యాంకు నుండి 20వ ర్యాంకు వరకు రూ.6,000, 21వ ర్యాంకు నుండి 30 ర్యాంకులు వారికి రూ.5,000, 31వ ర్యాంకు నుండి 50 వరకు రూ.3,500 నగదు బహుమతులను ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బహుమతి ప్రధానోత్సవం సభలో అందజేయపడుతుందని డాక్టర్ కాదా వెంకటరమణ పేర్కొన్నారు. పరీక్ష షెడ్యూల్ వివరాలను డాక్టర్ వెంకటరమణ వివరిస్తూ ఈ నెల 12న ఉదయం 9:30 గంటలకు స్కాలర్షిప్ పరీక్షలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషల్ స్టడీస్, జనరల్ నాలెడ్జ్ అంశాలలో 40 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయని అన్నారు. అనంతరం 11 గంటల నుండి వ్యక్తిత్వ వికాసంపై వై.సత్యనారాయణ (హైదరాబాద్) మధ్యాహ్నం 12 గంటలకు లక్ష్య నిర్ధారణ మరియు విజయ సూత్రాలు అనే అంశంపై డాక్టర్ కాదా వెంకటరమణ (కాకినాడ), మధ్యాహ్నం 12:30 గంటలకు పడాల సూర్య ప్రసాద్ (ఖరగ్‌పూర్) భోజనానంతరం రెండు గంటలకు మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం నుండి పాఠాలు అంశంపై వై.సత్యనారాయణ వివరిస్తారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సత్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కాదా వెంకటరమణ కోరారు.

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి



అమలాపురం,మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మే-2025 ప్రశాంత వాతావరణంలో ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్‌కు, అవకతవకలకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి పరీక్షా నిర్వహణ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కమిటీ సమావేశం డిఆర్ఓ అధ్యక్షతన సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పబ్లిక్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఉదయం 9 గంటల నుండి 12:00 గంటల వరకు 30 పరీక్షా కేంద్రాలలోనూ, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు 17 పరీక్ష కేంద్రాల్లోనూ నిర్వహించాలని సూచించారు. ప్రథమ సంవత్సర సప్లమెంటరీ పరీక్షలను రాసేందుకు జిల్లా వ్యాప్తంగా 10,519 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి పరీక్షలు రాసేందుకు 3,719 మంది విద్యార్థులు వెరసి 14,238 మంది విద్యార్థులు జిల్లావ్యాప్తంగా సప్లమెంటరీ పరీక్షలు వ్రాయనున్నారని ఆమె స్పష్టం చేశారు. ట్రాన్స్కో అధికారులు పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగించాలని, పంచాయతీ మున్సిపల్ అధికారులు త్రాగునీరు ఏర్పాటుతోపాటుగా పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలన్నారు. ఆర్టీసీ వారు ఆయా పరీక్షా కేంద్రాల రూట్లలో విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడపాలని ఆదేశించారు. పోస్టల్ పోలీస్ సిబ్బంది ప్రశ్నావళి జవాబు పత్రాల తరలింపులో అధికారులకు సమన్వయం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వనము సోమశేఖర రావు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు హైపవర్ కమిటీ సభ్యులు లక్ష్మణరావు, కె.శ్రీనివాసరావు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ దుర్గారావు దొర, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయానికి పోటెత్తిన భక్త జనం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. దీంతో పరిసరాలన్నీ గోవింద నామ స్మరణతో మారుమోగాయి. కళ్యాణం, అష్టోత్తర పూజలు, గోపూజ, ఐశ్వర్య లక్ష్మి హోమం, బాలభాగం, నివేదన, ఏకాంత సేవ తదితర కార్యక్రమాలను అర్చకులు రమణయ్యంగా నిర్వహించారు. భక్తులకు దేవస్థానం సత్రంలో అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. నిత్య అన్నదాన పథకానికి రాజమండ్రికి చెందిన మండవిల్లి శ్రీరామచంద్రమూర్తి, పద్మిని దంపతులు మరియు వెంకట సత్య శ్యాం మనోహర్, వారి కుటుంబ సభ్యులు రూ.54,199లు విరాళంగా అందించారు. వీరికి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# 'స్మార్ట్ బ్రిడ్జ్'తో జెఎన్టీయుకె ఎంవోయూ





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో మంగళవారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు హైదరాబాద్‌లోని స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు జరిగింది. జెఎన్‌టియుకె నుండి ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్‌కె.ప్రసాద్, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్‌లు విచ్చేయగా స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి పార్ట్‌నర్‌షిప్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.శ్రీదేవి, అసోసియేట్ హేమంత్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈసందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ ఈఎం ఓయు ద్వారా జెఎన్‌టియుకె విద్యార్థులకు అనుభవపూర్వక ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన మరింత సులభతరం అవుతుందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు మరియు అధ్యాపకులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్స్, హ్యాకథాన్స్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ (ఎఫ్‌డిపి) నిర్వహించడం జరుగుతుందన్నారు. అకడమిక్ లెర్నింగ్‌తో ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను ఏకీకృతం చేయడం ద్వారా విద్య మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరం తగ్గుతుందన్నారు. యూనివర్శిటీ అధ్యాపకులకు పరిశ్రమ సంబంధిత పాఠ్యాంశాలపై ఎఫ్‌డిపి నిర్వహించడం జరుగుతుందని, దీని ద్వారా అధ్యాపకులు తమ విద్యార్థులకు వినూత్న అంశాలపై అవగాహన కలిగించవచ్చునన్నారు. పరిశ్రమలకు అనుగుణంగా నిర్దిష్టమైన శిక్షణను అందించడం, క్లిష్టమైన అంశాలపై విద్యార్థులు నైపుణ్యం సాధించడం, పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం జరుగుతుందన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి పార్ట్‌నర్‌షిప్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీతో కలిసి ఎంఓయు కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. బలమైన పరిశ్రమ-విద్యా సంబంధాలను పెంపొందించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలకు ప్రతిభతో కూడిన అనుసంధానాన్ని ఏర్పాటుచేయడమే తమ సంస్థ యొక్క లక్ష్యమన్నారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన మరియు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ల ద్వారా విద్యార్థులను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో డిమాండ్ ఉన్న నైపుణ్యాలతో సన్నద్ధత చేయడం ద్వారా వారు కెరీర్‌లో విజయం సాధించడానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థి కేంద్రీకృత విధానం, సమాన అవకాశాలు, ఫలితాల ఆధారిత భాగస్వామ్యం, నూతన ఆవిష్కరణలు, సామాజిక ప్రభావం వంటి ప్రధాన విలువలతో కూడిన శిక్షణను తమ సంస్థ ద్వారా విద్యార్థులకు అందిస్తామన్నారు. విద్యార్థులు విశ్వవిద్యాలయం నుండి బయటకు వచ్చే సమయంలో గ్రాడ్యుయేట్లకు ప్రస్తుత పరిశ్రమ ప్రమాణాలు, విద్యా నైపుణ్యాలు మధ్యనున్న అంతరాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ ద్వారా విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా వారు ఉద్యోగంలో చేరే ముందు తగిన నైపుణ్య విస్తరణ,శిక్షణనుఅందించడం జరుగుతుందన్నారు .అనంతరం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి పార్ట్‌నర్‌షిప్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎస్.శ్రీదేవిలు ఎంఓయుపై సంతకాలు చేసి ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మరియు అధికారుల సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలోడైరెక్టర్‌లు ప్రొ.బి.బాల కృష్ణ, ప్రొ.ఎంహెచ్ ఎం.కృష్ణప్రసాద్,ప్రొ.జి.పద్మజారాణి, ప్రొ.ఏ.స్వర్ణ కుమారి, ప్రొ.ఏఎస్ఎన్. చక్రవర్తి,మాజీ ఉపకులపతి ప్రొ.కెవిఎస్ జి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

# లబ్బర్తిలో కిశోరీ వికాస కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలం లోని లబ్బర్తి గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరీ వికాస కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మిరియాల సత్యవతి అధ్యక్షతన సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం నందుచైల్డ్ మ్యారేజ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. బాలికలకు 18 సం లోపు వివాహాలు చేయరాదని అలా జరిగితే చట్ట ప్రకారం నేరమని టీనేజ్ ప్రెగ్నెన్సీ వాటివల్ల వచ్చే అనర్థాలు సిడిపిఓ దేవమణివివరించడం జరిగింది.అలాగే డ్రాప్‌ఔట్ పిల్లలు గ్రామాలలో కాకుండా బడిలో ఉండాలని అలానే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,హెల్ప్ లైన్ నంబర్స్ కోసం వివరించారు. కిషోర్ బాలికులు క్రీడలపై ఆసక్తిని పెంచుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య బి. వరలక్ష్మి ఏఎన్ఎం మంగమ్మ, ఏ డబ్ల్యూ సి లోవ కుమారి , ఆశ వర్కర్లు, కిశోర బాలికలు ఉన్నారు.

# పిల్లల్లో స్నేహ భావం, సద్గుణాలు పెంపొందెందుకే వీబీఎస్

**- సందడిగా సండే స్కూల్ తరగతులు**

**- యాక్షన్ సాంగ్స్, బైబిల్ స్టోరీలు**



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** పిల్లల్లో స్నేహ భావం, సద్గుణాలు పెంపొందేందుకే సండే స్కూల్ పిల్లలకు ప్రత్యేకంగా వీబీఎస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం మేడువాయి యేసు క్రీస్తు సీయోను మినిస్ట్రీస్ చర్చిలో ఒకరోజు సండే స్కూల్ పిల్లలకు వీబీఎస్ (ఒకేషనల్ బైబిల్ స్కూల్) తరగతులు నవీన్ లాజరస్, హెప్సీబా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన బెరాక చర్చి పాస్టర్ హారీష్, ప్రియా హారీష్ పిల్లలకు సండే స్కూల్ పాటలు, ఆటలతో పాటు నీతి కథలు వివరించారు.

పిల్లలకు నిర్వహించిన ఆటలు సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా నవీన్ లాజరస్ మాట్లాడుతూ ఎండాకాలం సెలవుల్లో పిల్లలకు ప్రత్యేకంగాఈతరగతుల ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామ న్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి వందల మంది పిల్లలు హాజరవుతారని తెలిపారు. సమాజంలో శాంతి, సమాధానం పెరిగేలా తమ వంతు కృషి చేస్తున్నట్టు గుర్తు చేశారు. నందిగామ, గన్నవరం, గౌరిదేవిపేట కలని, సీతా పురం, కాపవరం, ఏలూరు జిల్లా భువనగిరి, భుర్గం పాడు, అల్లిగూడెం, కివ్వాక, తెలంగాణ పరిధిలోని వాజేడు, వెంకటాపురం, సున్నంబట్టి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పిల్లలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఒనేసిము, రవికాంత్, తిమోతి, పెదబాబు, ఒబాద్య, ఖ్యాతి, రిభ్కా, దావీదు, కృపారాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరంలో ఈ నెల 8న సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం జాతీయ రహదారికి అనుకుని ఉన్న యర్రవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామకోవెలలో ఈనెల 8వ తేదీన ప్రతిష్ఠించనున్న శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సంధర్భంగా నూతన ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛరణతో గణపతి పూజతో ప్రారంభమైనదని వేద పండితులు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు దంపతులు గణపతి పూజ, రక్షాబంధన్ ,ప్రతిష్ట సంకల్పం,యాగశాల ప్రవేశం,హెూమం, వాస్తు పూజ,నవగ్రహ ఆరాధనతో పాటు, మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో జరగనున్న వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఎనిమిదో తేదీ గురువారం ఉదయం 6 గంటల 54 నిమిషాలకు శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలు ప్రతిష్టింపబడతాయని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ స్వామి వారి మహెూన్నత కార్యక్రమంలో పాలుపంచుకుని స్వామివారి దర్శించుకోవాలని కోరారు.ఈ కార్యక్రవంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి





**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం మెయిన్ రోడ్డు సెంటర్ లో ఉదయం 8-30కు ఆర్టీసీ బస్ వేగంగా వచ్చి ఢీ కొనడంతో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్‌బత్తుల వెంకటరమణ (56) మృతిచెందారు. ఆయన రాజమండ్రి పోలీస్‌స్టోర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రత్యేక విధులు నిర్వహించేందుకు వేమగిరి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈయన కొంతమూరులో నివాసం ఉంటున్నారు. ధవళేశ్వరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఖండవల్లి అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం

**- రుతుక్రమ సమయంలో పరిశుభ్రత నిర్వహణపై అవగాహన**

**- లైంగిక విద్యపై అవగాహన**






**పెరవలి, మేజర్ న్యూస్ :** కిశోర వికాసంలో భాగంగా పెరవలి మండలంలోని ఖండవల్లి అంగన్వాడీ కేంద్రంలో మే 6వ తేదీ మంగళవారం కిశోర వికాసం సమ్మర్ క్యాంపెయిన్ నిర్వహించామని అంగన్వాడి టీచర్ దాసరి దుర్గాదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రుతుక్రమ సమయంలో పరిశుభ్రత నిర్వహణ గురించి కిషోర్ బాలికలకు తెలియజేశామని లైంగిక విద్యపై అవగాహన కల్పించామని అన్నారు. ఆరు శిక్షణాంశాలపై కిశోర బాలికలకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ట్రైనింగ్‌లో కిషోర్ బాలికలను యాక్టివేట్ చేసి వాళ్లపరిచయాలతో సెషన్ ప్రారంభించి ఆరోగ్య పరిరక్షణ మార్గాలను అవలంబించేందుకు ప్రోత్సహించడం, చెప్పేదాన్ని ఆచరించడం ద్వారా ఆదర్శంగా నిలవడం, కొత్త సమాచారాన్ని, అవగాహన చేసుకునే విధంగా వారిని తయారు చేసేవిధంగా శిక్షణను ఇచ్చాము అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, కిశోర బాలికలు, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్ హెచ్ పీలు "చదువుకున్నారా.. లేదా చదువుకొన్నారా..?"




**– ఎమ్మెల్ హెచ్‌పీల వ్యాఖ్యలపై భగ్గుమన్న వైద్య ఆరోగ్యసిబ్బంది**

**– పెరవలి, కానూరు పీహెచ్సీల వద్ద నిరసన తెలిపిన వైద్య సిబ్బంది**

**పెరవలి, మేజర్‌న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది.. ఎమ్మెల్ హెచ్ పీల మధ్య అసలే ఉప్పు.. నిప్పుగా ఉన్న పరిస్థితి ముదురుపాకన పడి చివరకు ఎమ్మెల్ హెచ్ పీ లకు వ్యతిరేకంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిరసన ప్రదర్శనలు చేసేవరకు పరిస్థితి దిగజారింది. వివరాల్లోకి వెళితే ఇటీవల ఎమ్మెల్ హెచ్ పి లు తమ డిమాండ్ల కోసం హెల్త్ మినిస్టర్ను కలిసినప్పుడు వైద్య ఆరోగ్య సిబ్బందికి వ్యతిరేకంగా ఎంఎల్ హెచ్పీలు చేసిన వ్యాఖ్యలు ఆమోదించదగినవి కాదని ప్రజలతో మమేకమై నిత్యం ప్రజల్లో ఉండే తమను కించపరుస్తూ ఎమ్మెల్ హెచ్ పి లు మాట్లాడిన మాటలను వెంటనేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్ హెచ్ పి లకు వ్యతిరేకంగా మే 6 వ తేదీ మంగళవారం పెరవలి మండలం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బంది నిరసన తెలియజేస్తూ నినాదాలు ఇచ్చారు. మేము ఇంత చదువుకున్నాం.. మేము అంత చదువుకున్నాం ..మేము విద్యాధికులం ..మాకన్నా చదువు రాని వారికి ఏఎన్ఎం లకు, సూపర్వైజర్లకు ఎక్కువ జీతాలు ఇస్తున్నారు అని ఎమ్మెల్ హెచ్ పి లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో ప్రస్తావించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య సిబ్బంది నిరసన తెలియజేస్తున్నారని దానిలో భాగంగా ఈరోజు ఇక్కడ నిరసన తెలియజేశామని పెరవలి పిహెచ్సి సూపర్వైజర్ ఉంగట రాజేష్ బాబు అన్నారు. చదువుకున్నాం.. చదువుకున్నాం అని చెబుతూ ఏఎన్ఎంలను, సూపర్వైజర్ లను కించ పరుస్తున్న ఎమ్మెల్ హెచ్ పీ లు "చదువుకున్నారా.. లేదా చదువుకొన్నారా". అని హెల్త్ సూపర్వైజర్ రాజేష్ బాబు ఘాటుగా ప్రశ్నించారు. ఏఎన్ఎం వ్యవస్థను కించపరుస్తున్న మీరు ఆ వ్యవస్థ పుట్టే సమయానికి మీరు తల్లి గర్భంలో కూడా ఉండి ఉండరు అన్నారు. ఆఫ్ట్రాల్ ఇమ్యునైజేషన్ అంటున్న మీకు సదరు ఏఎన్ఎం లే ఆ ఇమ్యునైజేషన్ చేసి మిమ్మల్ని రోగాల బారిన పడకుండా కాపాడారని మీరు ముందుగా తెలుసుకోవాలి అన్నారు. తల్లి వయసున్న ఏఎన్ఎం లను పట్టుకుని మీరు ఇంత అంత మాటలు మాట్లాడటం భావ్యం కాదు అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడి ప్రజల కోసం పనిచేస్తున్న హెల్త్ మినిస్టర్ విద్యార్హతపై కూడా మీ ఎంఎల్ హెచ్ పీ లు మాట్లాడటం మీ మూర?త్వం అవుతుందని ప్రజలు మిమ్మల్ని క్షమించరు అని ఆయన అన్నారు. మీరు మాట్లాడే విధానం ఎలా ఉందంటే ఆఫ్ట్రాల్ ఏఎన్ఎం ఆఫ్ట్రాల్ సూపర్వైజర్ లు అని ఇతరులను కించపడటం సబబు కాదు అన్నారు. మీ కోరికల కోసం మీరు ధర్నా చేసుకోండి నిరసన తెలియ చేసుకోండి అంతేకానీ ఇతరులను అవమానించవద్దని ఇదేవిధంగా మీ విధానం కొనసాగితే మిమ్మల్ని వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ బహిష్కరిస్తారని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్ హెచ్ పి లలో కొందరు మూర?త్వంతో మాట్లాడుతూ ఒక్కొక్క ఎమ్మెల్ హెచ్పి వెయ్యి మంది డాక్టర్లతో సమానమని అంటున్నారని అసలు సమాజంలో డాక్టర్ల కృషి వారి అర్హతలు "వైద్యో నారాయణో హరి" అని పెద్దలు చెప్పే నానుడి గురించి మీకు తెలుసా అని ఆయన ప్రశ్నించారు. మీ యొక్క ప్రవర్తన బట్టి మీకు విలువిస్తారు కానీ చదువును బట్టి గౌరవం అంటే సమాజం హర్షించదు అని మీకన్నా చదువుకున్న లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి కోసం చూస్తున్నారని అది గుర్తుపెట్టుకుని ఎమ్మెల్ హెచ్ పీ లు తమ పని తాము సక్రమంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ఎమ్మెల్ హెచ్ పి లు మొదటి నుండి తాము చట్టానికి, సంఘానికి అతీతులం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అది మంచిది కాదని ఆయన హితవు చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలో పనిచేసే ఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పథకం పేరుతో బీసీ మహిళలకు మోసం

**– వైఎస్ఆర్ సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు అల్లి రాజబాబు యాదవ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కుట్టు మిషన్ల పంపిణీ మరియు శిక్షణ పేరుతో కూటమి ప్రభుత్వం బీసీ మహిళలను మోసం చేస్తుందని వైఎస్ఆర్సిపి కాకినాడ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు అల్లి రాజబాబు యాదవ్ విమర్శించారు. పిఠాపురం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లి రాజబాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ మహిళలకు కుట్టు మిషన్లు మరియు కుట్టు శిక్షణ పేరుతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 145 కోట్ల రూపాయలకు పైగా దోపిడీకి తెరతీసారని అన్నారు.

అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలోని నాయకులు పనిచేస్తున్నారని, కుట్టు మిషన్ల పంపిణీ మరియు శిక్షణ పేరుతో టెండర్లు పిలిచి, అనుకూలమైన సంస్థలకు అధిక ధరలకు టెండర్ ను కట్టబెట్టి, కోట్లాది రూపాయలను ప్రభుత్వ పెద్దలు తమ జేబులో వేసుకుంటున్నారని విమర్శించారు. లక్ష మంది మహిళలకు సుమారు రూ. 75 కోట్లు ఖర్చు అవుతుండగా.. రూ.165 కోట్ల రూపాయలకు టెండర్లు పిలవడంలో అర్థం ఏమిటో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు భారీగా హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దగ్గర పడుతున్నా ఇప్పటికీ ఒక్క పథకం అమలు చేయకుండా... కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కుట్టు మిషన్ల పంపిణీ మరియు శిక్షణ కార్యక్రమం ఒక స్కీం కాదని, భారీ స్కామ్ అని, ఈ విషయాలన్నీ ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు (బాబి), పార్టీ పట్టణ ప్రెసిడెంట్ రావుల మాధవరావు, కాశీ, ఉమా, పవన్, గుల్లిపల్లి గణేష్, మహిళా నాయకులు సోమరౌతు లలిత, వర్ధినిడి సుజాత మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై నియోజక, మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ ఉండాలి



**– క్షేత్ర స్థాయిలో తనిఖీలు, రికార్డుల నిర్వహణ విషయంలో విజిలెన్స్ ఉండాలి**

**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రబీ సీజన్లో గతంలో కంటే అధికంగా ధ్యానం కొనుగోలు చేశామని, అయితే రికార్డుల నిర్వహణ విషయంలో అధికారులు, సిబ్బంది పనితీరు లోపభూయిష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రబీ సీజన్లో ధాన్యం సేకరణపై సమన్వయ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడుతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ... రబీ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియకు రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళిక, ఆచరణలో పెట్టడం లో అధికారుల పాత్ర, వారి పర్యవేక్షణ పై కలెక్టర్ ప్రశ్నించారు. మండలాలు, రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏ ఏ రకాల ధాన్యం సాగు చేశారు? వాటిలో ఏ రకం పీడీఎస్ కోసం సేకరించాలి అన్న విషయం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కోతలు పూర్తి చేసిన తర్వాత ఎన్ని రోజులకు మిల్లింగ్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది అని ప్రశ్నించారు.. సూపర్, కామన్, ప్రీమియం, వెరైటీ రకాలలో వేటికి ఓపెన్ మార్కెట్ లో డిమాండ్ ఉందో గమనించాలన్నారు.

– క్షేత్ర స్థాయిలో తనిఖీలు ముమ్మరం చేయండి

ధాన్యం సేకరణ విషయంలో ఈ క్రాప్ బుకింగ్ ఆధారంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారో లేదో క్షుణ్ణంగా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. షెడ్యూలింగ్ అనుసరించి కోతలు, ఆర్ ఎస్ కె కు తరలింపు , అక్కడ నుంచి మిల్లుకు వరకు పట్టే సమయపాలన ఖచ్చితంగా పాటించడం పై పర్యవేక్షణ, రికార్డులు నిర్వహణ లో శ్రద్ధ ఉండాలని, అప్పుడే ఎటువంటి అవకతవకలు లేకుండా సక్రమ నిర్వహణ సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతికూల వార్తలు వచ్చాయి కనుక క్షేత్ర స్థాయి తనిఖీలు చేస్తామనే విధానం సరికాదని, తనిఖీలు నిరంతరం సాగాలని, తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ధాన్యం సేకరణ సీజన్లో ప్రతి రోజూ క్షేత్ర స్థాయిలో ఆర్ ఎస్ కె తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, నియోజక వర్గ ప్రత్యేక అధికారులను ఒకొక్క నియోజకవర్గంకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. ధాన్యం సేకరణ క్రమబద్ధీకరణ కోసం నిర్దిష్ట కార్యాచరణ ఉండాలన్నారు. జిల్లా సహకార అధికారుల ద్వారా రికార్డుల నిర్వహణ , షెడ్యూల్ , కేటాయింపు , కార్యాచరణ , అందుకు సంబంధించి ఏర్పాట్లు, ఈ క్రాప్ బుకింగ్, రవాణా, గన్ని బ్యాగులు , మిల్లర్, తదితర అంశాలపై తగిన దృష్టి సారించాలని కోరారు. ఆమేరకు నివేదిక అందచేయాలని ఆదేశించారు. రైతులకు మేలు చేసే క్రమంలో అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, ఇంచార్జీ జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్. ప్రేమ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా సహకార అధికారి ఎమ్. జనార్ధన రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, డిపిఆర్వో వై.బాలకృష్ణ, జిల్లా మేనేజర్ , లీగల్ మెట్రలాజి,టిసిఎస్,డిఎస్వో,శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# కుటుంబానికి అండ - జనసేన క్రియాశీలక సభ్యత్వం

**– కౌడా చైర్మన్ తుమ్మల బాబు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబానికి క్రియాశీలక సభ్యత్వం అండగా ఉంటుంది అని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, కౌడా చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం పెద్దాపురం పట్టణం రాజుగారి వీధిలో ఉన్న %ంజ% కాంప్లెక్స్ వద్ద జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ ఒక కుటుంబానికి భరోసా ఇచ్చే విధంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించడం జరిగిందని పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క వ్యక్తిని పార్టీ గుర్తిస్తుందని తెలియజేసారు. అదేవిధంగా గత 10 సంవత్సరాలుగా పార్టీలో కష్టపడుతున్న ప్రతి జనసేన కార్యకర్త కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గర గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. అదేవిధంగా అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన జనసేన నాయకులను సన్మానిం చారు. అనంతరం జనసేన పార్టీ సెంట్రల్ టీం సభ్యులు చేత వాలంటీర్లు అందరికీ పార్టీ కేంద్ర కార్యాలయం పంపించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా పెద్దాపురం టౌన్ ప్రెసిడెంట్ పొలమరశెట్టి సత్తిబాబు, కటరి శ్రీను,తమనరా లక్ష్మణ్ దివాకర్, కోప్పిరెడ్డి నాగబాబు,కౌన్సిలర్ ఒబిలిశెట్టి గున్ని, వంగలపూడి సతీష్,మలిరెడ్డి బుచ్చిరాజు, పబ్బినిడి ఈశ్వరావు,జనసేన నాయకులు క్రియాశీలక వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వంతెన, వంతెన అప్రోచ్ రోడ్డు

**– దినదిన గండంగా మారిన వాహనదారుల వంతెన ప్రయాణం**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆ వంతెన పై ప్రయాణించేవారు జాగ్రత్తగా వెళ్లకపోతే స్వర్గలోకపు అంచులు దాకా వెళ్లి రావడం ఖాయం. నిత్యం వందలాదిమంది రైతులు తమ పశువుల కోసం గోదావరి లంక భూముల నుండి పచ్చగడ్డి తెచ్చుకోవడానికి, తాము గోదావరి లంకలో పండించిన పంటలను మార్కెట్ కు తరలించడానికి ఈ వంతెనే ఆధారం. వివరాల్లోకి వెళ్తే తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో రైతులు, ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతం లోని లంక భూముల్లోకి వెళ్లడానికి, అక్కడ తాము పండించిన పంటలు తెచ్చుకోవడానికి, 6000 మంది పైచిలుకు జనాభా నివసించే ముక్కామల గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారిని ఖననం చేయడానికి గోదావరి తీరానికి తీసుకు వెళ్లడానికి ఉన్న ఏకైక మార్గంగా ఉన్న వంతెన అది. ముక్కామల గ్రామం నుండి గోదావరి లంకకు వెళ్లే మార్గంలో నిడదవోలు ఆచంట ప్రధాన కాలువ పై ఉన్న ఈ వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెనకు అటు ఇటు ఉన్న అప్రోచ్ రోడ్లు పూర్తిగా దెబ్బతిని వాటిపై ప్రయాణించే వారికి దినదిన గండం గా మారింది. వంతెనపై వెళ్లడానికి అనువుగా వేసిన అప్రోచ్ రోడ్డు గురించి అధికారులు ఎవరు దీర్ఘకాలికంగా పట్టించుకోకపోవడం వల్ల మూడు వంతులు పైనే కొట్టుకుపోవడంతో వంతెన పై నుండి నిత్యం తమ పశువులకు గడ్డిని తీసుకువచ్చే మోటార్ సైకిల్ పై ప్రయాణించే వారు ఇటీవల తరచూ పడిపోతూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు గ్రామంలో ఎవరైనా చనిపోతే ఖననం చేయడానికి పుల్లలు పట్టుకుని వెళ్లే ఆటోల వారు ఆ వంతెన పై నుండి వెళ్లడానికి నిరాకరించడంతో గ్రామస్తులు పడే అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ముక్కామల గ్రామానికి లంక భూముల్లో పంటలు పండించే వారికి పాడి రైతులకు ప్రధాన రహదారిగా మారిన ఈ వంతెనను రిపేర్ చేయించాలని అప్రోచ్ రోడ్లను ప్రమాద రహితంగా నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం గ్రామస్తులు పోరాడి సాధించుకున్న ఈ వంతెనను అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరిందని అప్రోచ్ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రమాదాలు జరిగి ఎవరైనా మరణిస్తే దానికి ఎవరు బాధ్యులు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ఈ వంతెనపై వంతెన అప్రోచ్ రోడ్లపై దృష్టి సారించాలని వెంటనే మరమ్మతులు జరిపించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.బ్రహ్మగుండ క్షేత్రంగా పేరుగాంచిన ముక్కామలలో వశిష్ట గోదావరి పుష్కర స్నానాలు కోసం 2027 సంవత్సరంలో జరగబోయే పుష్కరాల్లో లక్షలాదిమంది ముక్కామల గ్రామానికి తరలి వస్తారని అప్పటికైనా విశాలమైన నూతన వంతెనను సిద్ధం చేయాలని అందుకు తగ్గ ప్రణాళికలు ఇప్పటినుండి ఆలోచించాలని ముక్కామల గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# పిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

**– పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి పిఠాపురం పట్టణ మెయిన్ రోడ్డులో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. రోడ్డుకి ఇరువైపులా గల ఆక్రమణలను తొలగించారు. వ్యాపార సముదాయాల యజమానులు రోడ్డును ఆక్రమించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించరాదని, రోడ్డు ఇరువైపులా ఆక్రమణలకు పాల్పడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# మత్స్య సంపద వృద్ధికి చర్యలు

**– మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి**

**– మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గంలో మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మత్స్య శాఖకు సంబంధించిన పలు వివరాలను మంత్రి దుర్గేష్ వివరించారు. మత్స్యశాఖకు సంబంధించి సుమారు రూ. 1,27,06,075 విలువైన 255 యూనిట్లకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యశాఖలో అందిస్తున్న లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లు(మొబైల్), రోజుకు 20 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన పెద్ద మిల్లుల ఏర్పాటు, సాంప్రదాయ మత్స్యకారులకు పడవలు, వలలు అందించడం, ఐస్ బాక్స్ లతో కూడిన సైకిల్, మోటార్ సైకిల్, బయోఫ్లాక్ కల్చర్ వ్యవస్థ ఏర్పాటు,రిజర్వాయర్ లలో ఫింగర్ లింక్స్ నిల్వ చేయడం, చేపపిల్లల పెంపకం తదితర 7 రకాల వివిధ స్కీమ్ ల లబ్ధిదారుల ఎంపికకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి దుర్గేష్ అన్నారు. మత్స్య సంపాదన పెంచడమే లక్ష్యంగా వీటిపై ఆధారపడిన వారి జీవితాలను ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. అంతేగాక మత్స్యకార సంఘాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే మత్స్యకారుల సంక్షేమం కోసం మత్స్య కారుల వేట నిషేధ భృతి అందించామని గుర్తుచేశారు. మత్స్యకారుల సంక్షేమం, సంతోషం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజ కవర్గానికి సంబంధించి మత్స్యకారుల సంక్షేమం కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అధికారులు వివరిం చారు. అనంతరం మత్స్యకారులు సంబంధిత పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం 2024-2025 ద్వారా నిడదవోలు నియోజక వర్గానికి సంబంధించి మత్స్యకారులకు 8 విభాగాలలో లబ్ధి చేకూర్చేందుకు మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా నిడదవోలుకు అసిస్టెంట్ ఫిషరీస్ ఇన్ స్పెక్టర్ కు సైన్డ్ కాపీ అందించడం జరిగింది. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎ.ఎస్.ఓ యం. నాగాంజనేయులు, వ్యవసాయ శాఖ ఏడి పి.చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏవో సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ప్రారంభించబడునని పిసిసి గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, కార్యదర్శి రొంగల అరుణ్ తెలిపారు. మే7వ తేది నుండి జూన్ 9వ తేది వరకు ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వీటిలో విద్యార్థులకు ఉదయం కరాటే, సాయంత్రం గణితం, డ్రాయింగ్, క్రాఫ్ట్, సాంగ్స్, కర్రసాము, మ్యాజిక్, సైన్స్ ప్రయోగాలు, వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

కావున విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేయండి

**-స్వర్ణాంధ్ర- 2047 సాధించుకోవచ్చు**

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం జడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక తయారుచేయు నిమిత్తం జిల్లాస్థాయి అధికారులు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులతో నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం నియోజవర్గ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయు విధానం గురించి వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, పశు సంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, పారిశ్రామిక శాఖ, ఆరోగ్యశాఖ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర శాఖ, పి ఫోర్ కార్యక్రమం, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ, రోడ్లు, భవనాల శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం శాఖ, గృహ నిర్మాణ శాఖల యొక్క పనితీరు, ప్రణాళికలపై విశ్లేషణ కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం అన్ని శాఖల అధికారులతో ఒక్కొక్క విభాగంతో జ్యోతుల నెహ్రూ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఒక నియోజకవర్గంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు అధికారులతో నియోజవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి అవగాహన సదస్సు నిర్వహించి చరిత్ర సృష్టించామని అన్నారు. మీరందరూ సమన్వయంతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. గ్రామస్థాయి నుంచి ఏ అధికారికైనా నాకు ఫోన్ చేసి సమస్యలు వివరించవచ్చని వాటిని పరిష్కరించడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. అనంతరం అన్ని విభాగాల వారు జ్యోతుల నెహ్రూ ను సత్కరించి ఆయన నిర్వహించిన

ఈ కార్యక్రమం పై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు తోట రవి, అత్తులూరి నాగబాబు, తోట గాంధీ ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పుష్కర ఛైర్మన్ అడబాల భాస్కరరావు, ఏలేరు ఛైర్మన్ బస్వా వీరబాబు, మండల అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, క్లస్టర్ ఇన్చార్జిలు, జిల్లా స్థాయి అధికారులు, నియోజవ ర్గంలో నాలుగు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఏపీవోలు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వ వైద్యులు, వెటర్నరీ డాక్టర్లు, అంగన్వాడి, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు దాదాపు 1000 మంది అధికారులు పాల్గొన్నారు.

# ఏపి ఈఏపి సెట్-2025కు 3,60,702 మంది విద్యార్థులు దరఖాస్తు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపి సెట్)-2025 ఆన్‌లైన్‌ప్రవేశ పరీక్షకు మంగళవారం వరకు 3,60,702 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఏపి ఈఏపి సెట్-2025 ఛైర్మన్ మరియు జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ గారు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి 2,79,203 మంది దరఖాస్తు చేసుకోగా, అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి 80,587 మంది దరఖాస్తు చేసుకున్నారని, రెండు విభాగాలకు 912మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న సమయంలో జరిగిన తప్పులను హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్ ద్వారా మరియు మెయిల్ ద్వారా సంప్రదిస్తే కేటగిరీ-1, కేటగిరీ-2కు సంబంధించిన తప్పులను సరిచేయడం జరుగుతుందన్నారు.కేటగిరీ-2కు సంబంధించిన తప్పులు ఉంటే ఆన్‌లైన్‌లో సరిచేసుకు నేందుకు ఈనెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు అవకాశం కల్పించడంజరిగిందనిఆయన వివరించారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తును పూర్తించే సమయంలో సమాచారాన్ని తప్పుగా పూరించినట్లయితే వారు ఈఏపి సెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదిస్తే తప్పుల సవరణకు అవకాశం కల్పించినట్లు ఏపి ఈఏపి సెట్-2025 కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. వీటిలో రెండు కేటగిరీలు ఉంటాయని, కేటగిరీ-1కు సంబంధించి విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, సంతకం, ఫోటో, ఇంటర్మీడియట్ హాల్‌టికెట్ నెంబర్, స్ట్రీమ్, కమ్యూనిటీ వివరాలను ఈఏపిసెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌లో సవరించడం జరుగుతుందన్నారు.

కేటగిరీ-2కు సంబంధించి ఇంటర్మీడియట్ పూర్తిచేసిన సంవత్సరం, మీడియం, విద్యా వివరాలు, బ్రిడ్జి కోర్సు హాల్‌టికెట్ నెంబర్, తల్లి పేరు, జెండర్, ఆధార్ & రేషన్ కార్డు వివరాలు, మైనారీ, నాన్ మైనార్టీ వివరాలు, స్థానికత వివరాలలో తప్పులు ఉంటే ఆన్‌లైన్‌లో మార్పుచేసేకునేందుకు మే 6వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు.

విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా 0884-2359599, 0884-2342499 ఫోన్ నెంబర్ల ద్వారాగాని, helpdeska-peapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారాగాని సంప్రదించ వచ్చునని కన్వీనర్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో “అకడెమిక్ లీడర్‌షిప్”పై ప్రత్యేక శిక్షణా శిబిరం



గండేపల్లి,మేజర్‌న్యూస్ :ఆదిత్యవిశ్వవిద్యాలయం, సూరంపాలెంలోని అధ్యాపకుల కోసం చెన్నైకి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఐదు రోజుల ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైనట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా.ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. “అకడెమిక్ లీడర్‌షిప్ మరియు ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్”అనేఅంశంపై నిర్వహించబడుతున్నఈశిక్షణా కార్యక్రమం ఐదురోజులపాటు నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈశిక్షణాకార్యక్రమంలో విద్యా రంగంలో మార్పులకు నాయకత్వం వహించగల నైపుణ్యాలపై అధ్యాపకులకు అవగాహన కల్పించనున్నారు. ఈశిక్షణలో ప్రధానంగా ఈఅంశాలపై దృష్టి సారించనున్నారు. విద్యారంగనాయకత్వ నైపుణ్యాలు అభివృద్ధి పాలనలో పారదర్శకత వ్యూహాత్మక ప్రణాళికలు ద్వారా సంస్థల అభివృద్ధి బోధనలో నూతన ఆవిష్కరణలు నాణ్యత నియంత్రణ పద్ధతులు విభిన్న రంగాలకు చెందిన నిపుణులు సదస్సులో ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు తమ సంస్థల్లో నూతన మార్పులను తీసుకురావడానికి నాయకులుగా ఎదగగలుగుతారు. ఆదిత్య విశ్వవిద్యాలయం మరియు చెన్నైకి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నఈకార్యక్రమంలోచెన్నై ప్రతినిధులు ప్రో.ఎస్.రేణుక దేవి,ప్రో. పి.మెల్లిగ, ఇంజనీర్. ఎం.సుతార్ సన్, యూనివర్సిటీ ప్రో.వైస్ ఛాన్సలర్లు డా.ఎస్. రమాశ్రీ,డా. ఆదిరెడ్డి రమేష్, ఐక్యూ ఎసిడీన్.డా.జి.రామకృష్ణ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ కట్టడాలను తొలగించాలి




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని మారేడుమిల్లి పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఆక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మారేడుమిల్లి, సున్నంపాడు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కాటేజీలు, రిసార్ట్స్ లు బినామీగా నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేయాలన్నారు. రిసార్ట్స్, కాటేజీలను నిర్వహిస్తున్న వ్యక్తులపై ఎల్‌టిఆర్‌పి కేసులు నమోదు చేయాలన్నారు. గిరిజన చట్టాలకు విరుద్ధంగా రిసార్ట్స్, కాటేజీలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండ్ చేశారు. మారేడుమిల్లిలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఆక్రమ కట్టడాలను తొలగించాలని, మారేడుమిల్లి, సున్నంపాడు గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కాటేజీలు, రిసార్ట్సను మూసివేయాలన్నారు. బినామీలుగా ఉండి నిర్వహిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేయాలన్నారు. రిసార్ట్స్, కాటేజీలు నిర్వహిస్తున్న నాన్ ట్రైబల్స్‌పై ఎల్‌టిఆర్‌పి కేసులు నమోదు చేయాలని, గిరిజన చట్టాలకు విరుద్ధంగా రిసార్ట్స్, కాటేజీలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మారేడుమిల్లిలో ఆక్రమ కట్టడాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రిసార్ట్స్ కాటేజ్‌లకు నోటీసులు ఇవ్వడంపై ఆదివాసీ గిరిజన సంఘం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. అయితే నోటీసులతో సరిపెట్టకుండా, రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గకుండా తక్షణమే గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నవారిపై, అక్రమ కట్టడాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రిసార్ట్స్, కాటేజీలు నడిపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లోత రామారావు అన్నారు. ఈరోజు గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఆక్రమించడం కానీ, నిబంధనలకు విరుద్ధంగా రిసార్ట్స్, కాటేజీలు నడుస్తున్నాయంటే సంబంధిత అధికారులే కారణమని, గిరిజన హక్కులు, చట్టాలు ఉల్లంఘించి ఏజెన్సీ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్‌కి పర్మిషన్లు ఎలా ఇచ్చారని ఆయన విమర్శించారు. గిరిజన ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆక్రమ కట్టడాలు, రిసార్ట్స్, కాలేజీలపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు ఆదివాసులు సిద్ధపడతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి, తీగల శ్రీను, విద్యాసాగర్, రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రాఫ్ట్‌పై అవగాహన



పెద్దాపురం,మేజర్‌న్యూస్: పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. మంగళవారం ఈకార్యక్రమంలో విద్యార్థులకు క్రాఫ్ట్‌లో భాగంగా గాజుసీసాపైస్టోన్స్, కలరింగ్,పలు ఆకృతులు తయారీపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు బాల్యవివాహాలపై అవగాహన



**పెరవలి, మేజర్ న్యూస్ :** కాపవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నెంబర్ 15లో మే 6వ తేదీ మంగళవారం కిశోరబాలికల వేసవి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ కిశోర బాలికలకు, వారి తల్లిదండ్రులకుబాల్యవి వాహాల వల్ల జరిగే అనర్థాలు వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లుతో పాటు గ్రామమహిళాపోలీస్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, అంగన్వాడీఆయాలు,కిశోరబాలికలు, వారితల్లి దండ్రులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

- నిడదవోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మే9న జాబ్ మేళా
- పాల్గొననున్న 45 కంపెనీలు- 1302 మందికి ఉద్యోగాల కల్పన
- రూ.12,000 నుండి రూ.40,000 వరకు జీతం పొందే సువర్ణావకాశం
- నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు



**నిడదవోలు,మేజర్‌న్యూస్:**నిడదవోలునియోజకవర్గంలో నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మే9వ తేదీన స్థానిక ఎస్‌వీడీ ప్రభుత్వమహిళాడిగ్రీ కళాశాలలో మెగాజాబ్‌మేళాఏర్పాటుచేయనున్నామని రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.మంగళవారం నిడదవోలు మంత్రిక్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా వికాససంస్థ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జాబ్ మేళాలో భాగంగా 1302 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. తద్వారా రూ. 12,000 నుండి రూ. 40,000 వరకు జీతం పొందవచ్చన్నారు. జాబ్ మేళాకు ఇసూజూ, ఎల్ అండ్ టీ కన్ స్ట్రక్షన్, జీఎంఆర్ కార్గో, పానాసోనిక్,హెచ్ డీబీ ఫినాన్షియల్ సర్వీసెస్, అపోలో ఫార్మసీ, ఐసోన్ ఎక్స్ పీరియన్సెస్, స్మార్ట్ బ్రెయిన్స్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్, డీలేట్‌కర్ కార్పొరేట్, సదర్ ల్యాండ్,సినర్జిన్,ఈఎస్ఏఎఫ్, స్పందన, ముత్తూట్ ఫైనాన్స్,పైసా బజార్, రీసొల్యూట్, ఇండస్, ఎంసీవీ, ఇండో ఎంఐఎం, పిల్కింగ్టన్,ఇన్ ఫిలూమ్, హెచ్ డీఎఫ్ సీ, బీఎస్ సీపీఎల్, జీఎల్ఆర్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ తదితర 45 కంపెనీల ప్రతినిధులు రానున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా,డిగ్రీ,బీటెక్, పీజీపాసై మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్న యువత ఈఅవకాశం సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాల న్నారు. జీవితంలో స్థిరపడేందుకు అవకాశం కలుగుతుందన్నారు. నియోజకవర్గంలోని 35 ఏళ్లలోపు ఆసక్తిగల నిరుద్యోగ యువతీయు వకులు తమ బయోడెటా, విద్యార్హత, సర్టిఫికెట్లతో మే9 వ తేదీన ఉదయం 9 గంటల నుండి నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. జాబ్ మేళా కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను,జిల్లాఇంచార్జిమంత్రినిమ్మలరామానాయుడు,ఎంపీ పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు పాల్గొంటారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.